క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులుగౌడ్, ప్రణీతాపింగళ్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, చంద్రశేఖర్, పెంటయ్య, జంగయ్య పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుల నియామకం

భువనగిరిటౌన్ : బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బెల్లంకొండ ఉపేందర్, నాగేల్లి శ్రీనివాస్ రెడ్డిలను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ బుధవారం జిల్లా కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, బీజేపీ కిసాన్ మోర్చా పట్నం శ్రీనివాస్, దళిత మోర్చా కోటేష్ ఉన్నారు.

3నుంచి ఆలయ ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): ఈ నెల 3 నుంచి 5వరకు శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య బుధవారం తెలిపారు. 3న గణపతి పూజ, గరుడ బలి, ధ్వజా రోహణం, రాత్రి శివపార్వతుల కల్యాణం 4న వేద పండితులతో బొడ్రాయికి ప్రత్యేక పూజలు, జలాభిషేకం, రాత్రి స్వామి వారి ఊరేగింపు, 5న హోమం, పూర్ణాహుతి గ్రామ దేవతలకు బోనాల మహోత్సవం ఉంటుందన్నారు.

ఎరువులు,విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



విత్తనాల బస్తాలను పరిశీలిస్తున్న ఏఓ దీప్తి

ఆలేరురూరల్ : మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఏఓ దీప్తి బుధవారం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను, విత్తనాల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్సు పొందిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగార్జున, శాలిని, శివకుమార్ పాల్గొన్నారు. .

దోమల సుమతికి సన్మానం



సుమతిని సన్మానిస్తున్న గ్రామస్తులు

రామన్నపేట: పదో తరగతిలో 10జీపీఏ సాధించిన మండలంలోని సూరారం గ్రామానికి చెందిన దోమల యాదయ్య కూతురు సుమతిని బుధవారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులతో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య



పూలమాల వేస్తున్న నాయకులు

వలిగొండ : ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని పలువురు సీపీఎం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో బుధవారం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నారి ఐలయ్య, మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, కూర శ్రీనివాస్, కల్కురి రామచందర్, వాకిటి వెంకట్ రెడ్డి, కవిడే సురేష్, నర్సింహ, దొడ్డి భిక్షపతి, వేముల నాగరాజు, ధ్యానబోయిన యాదగిరి, వేముల లక్ష్మయ్య,పోలేపాక గణేష్,వేముల జ్యోతి బస్, జరుగుమల్ల శ్రీకాంత్, వెంకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మోటకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఝిల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, కొంతం మోహన్‌రెడ్డి, పచ్చిమట్ల మదార్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, గంగపురం మల్లేష్, నెమ్మాణి సుబ్రమణ్యం, వంగపల్లి మహేందర్, ఎలిమినేటి జంగారెడ్డి, బాల్ద రామకష్ణ, వంగాల మల్లేష్, జంపాల నాగచందర్ పాల్గొన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

జిల్లావ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వామపక్షాలు, వివిధ పార్టీల అనుబంధ సంఘాలు, పలు యూనియన్ల ఆధ్వర్యంలో వాడవాడలా ఎర్రజెండాను ఎగురవేశారు. పట్టణాలు, మండలాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణ చేస్తున్న నాయకులు



బొమ్మలరామారం : ఏఐటీయూసీ జెండావిష్కరణ చేస్తున్న నాయకులు



భువనగిరిటౌన్ : జెండావిష్కరిస్తున్న ఏరియా ఆస్పత్రి వర్కర్ల యూనియన్ నాయకులు



భువనగిరి రూరల్ : రామకృష్ణాపురంలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆలేరురూరల్ : కార్మిక జెండా ఎగురవేస్తున్న నాయకులు, కార్మికులు



ఆత్మకూరు(ఎం) : కార్మిక జెండాను ఎగురవేస్తున్న ఆటో యూనియన్ కార్మికులు



బీబీనగర్: జెండా ఎగురవేస్తున్న ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు



వలిగొండ : మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు



రామన్నపేట : కక్కిరేణిలో..



రాజాపేట : హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో..



గుండాల : మేడే వేడుకల్లో పాల్గొన్న నాయకులు



బొమ్మలరామారం : సీపీఎం ఆధ్వర్యంలో..



మోటకొండూర్: నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : జెండావిష్కరణ చేస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



చౌటుప్పల్ : జెండాను ఆవిష్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



అడ్డగూడూరు : జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



సంస్థాన్ నారాయణపురం : సీపీఐ ఆధ్వర్యంలో..



మోత్కూరు : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



మోత్కూరు : సీపీఎం ఆధ్వర్యంలో..



భువనగిరిటౌన్ : మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో..



తుర్కపల్లిలో..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భూదాన్‌పోచంపల్లి : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008–09 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, సత్తయ్య, వెంకటేశ్వర్లుచారి, సత్యం, పూర్వ విద్యార్థులు బొడిగె శివ, కాసుల చందు, ప్రియాంక, మమత, సతీష్, శంకర్, పరమేశ్వరీ, శిరీష, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 1996–97బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సురేంధర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశం, పూర్వ విద్యార్థులు శమంత, పారిజాత, లత, అరుణ, సరిత, శ్రీలారాణి, కిషన్, కిరణ్, పాండు, చంద్రశేఖర్, జంగయ్య పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఎలిమినేటి మాధవరెడ్డికి ఘన నివాళి

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలో బుధవారం ఎలిమినేటి మాధవరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహ, లక్ష్మినారాయణ గౌడ్, ఎంపీటీసీ ఉడుత శారద, ఆంజనేయులు యాదవ్, వీరేష్ యాదవ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : మాధవరెడ్డి ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్ : మాజీ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి జక్కలి అయిలయ్యయాదవ్,మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య, వెంకటేశం, నల్ల పర్వతాలు, మారగోని అశోక్, ఎడ్ల రాంరెడ్డి, మల్లారెడ్డిడ, సుంకరి జంగయ్య, అంజిరెడ్డి, గోవిందాచారి, కోటేశ్వర్, యాట వెంకటేశం, వెంకటేశం, ముత్యాల పాపిరెడ్డి, ఉపేంద్రాచారి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి, చిన్నరావులపల్లి, భట్టుగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుల శ్యామ్‌గౌడ్, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణగౌడ్, నిఖిల్‌రెడ్డి, బాల్‌రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నమో యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 4న చౌటుప్పల్‌లో నిర్వహించనున్న భువనగిరి పార్లమెంట్ స్థాయి నమో యువ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం భారతీయ జనతా యువ మోర్చా భువనగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేవైఎం భువనగిరి పార్లమెంట్ ప్రభారీ గోకిర్ దినేష్‌జి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తరుణ్ రెడ్డి, సంతోష్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ శ్రీశైలం పట్నం కపిల్, మహిపాల్, బూర్గు మణికంఠ గౌడ్, దిండు భాస్కర్ గౌడ్, కుమారస్వామి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపిద్దాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్: కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించి భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించుకుందామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ లెవల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి భువనగిరిలో కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేద్దామన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, డీసీసీ కార్యదర్శి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, ఎల్లంల జంగయ్య, జిలుగు సతీష్ పవన్, కృష్ణగౌడ్, పాశం శివానంద్, అవేజ్ చిస్తి, మట్ట శంకర్ బాబు, కోట స్వామి, మంగ ప్రవీణ్, మహేష్ పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ప్రచారం

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మపురం గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాటూరి అనీల్ గౌడ్, నాగు వినోద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మాణిక్యంరెడ్డి, జ్ఞానేశ్వర్, వేణు, శంకర్, శేఖర్, భాను, కొండల్, శ్రీరాం రాజు, ప్రవీణ్, సంపత్, సాయికుమార్, సంతోష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలవ్యాప్తంగా బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శక్తికేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్‌ల అధ్యక్షులు, ప్రదానకార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామంలో బుధవారం బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, బందారపు లింగస్వామి, బోళ్ల సుదర్శన్, దంతూరి సత్తయ్య, రాచ కొండ కృష్ణ, మందుల లక్ష్మీ, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, రంజిత్ రెడ్డి, వెలిమినేటి వెంకటేశం, కొత్త రామచంద్రం ,పోలు నాగయ్య తదితరులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో..

గుండాల : మండలంలోని కొమ్మాయిపల్లి గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగారం రాజు, కె.కృష్ణ, భాస్కర్, మహేందర్, సోమయ్య పాల్గొన్నారు.

రాజాపేట : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని చల్లూరు, రాజాపేట, నెమిల, సింగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు రాజు, చల్మల పల్లి లక్ష్మణ్, జెన్న సిద్దులు, గవ్వల సిద్దేశ్వర్, బీరయ్య, శ్రీహరి, శంకర్, మధు, వేణు, అమర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి రూరల్ : ప్రచారం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. బుజిలాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పసునూరు యాదయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు తీగల శ్రీధర్, పట్టణ పద్మశాలి సంఘం డైరెక్టర్ పసునూరు యాదమ్మ, దూదిమెట్ల తిరుపతిరెడ్డి, చిప్పలపల్లి కృష్ణ తదితరులు ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, గౌరు శ్రీనివాస్, బ్రహ్మచారి, బీసు మధు, నల్ల మాళిరెడ్డి, గంజి రాములు, శ్రీకాంత్‌రెడ్డి, వనం అంజయ్య, సజ్జనం మనోహర్, మరాటి లింగయ్య, గద్దం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం , మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుండ్ల రాజుయాదవ్, బైరు వెంకటేశ్‌గౌడ్, సుర్కంటి రంగారెడ్డి, కె చొక్కారెడ్డి, ఎర్ర లక్ష్మ న్, బండి మల్లేష్, లింగంనాయక్, కంఠ్లం, మహేశ్, చింతల ఉపేందర్, ఎర్ర విక్రమ్, బండి గోవర్ధన్, గరిసె మురళి, రాజునాయక్, నర్సింహ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని రామన్నపేటలోని పద్మశాలీ కాలనీలో, సిరిపురం గ్రామాల్లో బుధవారం బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ కన్నేకంటి వెంకటేశ్వరాచారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సక్క చంద్రకళ, కొమ్ము చంద్రయ్య, సింగం లింగయ్య, మండల ఉపాధ్యక్షుడు గుంటోజు క్రిష్ణామాచారి కొడారి వెంకటేష్ యాదవ్, కూనూరు సుధాకర్‌గౌడ్, బోడ యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : ఇంద్రియాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

మోటకొండూర్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తండ కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసరి తిరుమల్, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, మల్ల నవీన్, రేగు ఉపేందర్, రేగు శ్రీశైలం, రేగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కరాటే శిబిరం ప్రారంభిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి

మోత్కూరు : వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని నియో స్పోర్ట్స్ క్లబ్‌లో డ్యాన్స్ క్లాస్, స్థానిక సంతోష్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కరాటే, జూడో శిక్షణ వేసవి శిక్షణ శిబిరాలను బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, దామోదర్‌రెడ్డి, చంద్రయ్య, సోమిరెడ్డి, సోమయ్య, రమేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ నర్సింహా చారికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 36వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం పట్టణ కేంద్రంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, గుండు మల్లయ్య, చెన్నగోని అంజయ్య, పాశం సంజయ్‌బాబు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సాయి, దిలీప్ పాల్గొన్నారు.

నేడు సమాచారం హక్కు చట్టంపై అవగాహన సదస్సు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని స్థానిక ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖాన భవనంలో సమాచార హక్కు చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షుడు ఎండీ.కుర్షీద్‌పాషా తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్య అతిధిగా సమాచార హక్కు చట్టం రాష్ట్ర మాజీ కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. . సదస్సుకు వేధావులు, విద్యావంతులు, సమాచార హక్కు చట్టం బాధ్యులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.